
# భూతదయ



ధనుర్మాసం నెలగంటపెట్టి వారం రోజులు అయిన తరవాతగాని ధనుర్మాసం వచ్చినట్లు నేను గమనించనేలేదు! పల్లెటూళ్ళోవున్న నాకే ఋతువుల మార్పూ, కాలగమనమూ తెలియడంలేదంటే, యిక పట్నవాసపువాళ్ళకి ఏది తూర్పో, ఏది పడమరో తెలియడంలేదంటే ఆశ్చర్యం ఏముంది?

నిజమేమరి! పల్లెటూళ్ళు పల్లెటూళ్ళు కాకుండాపోయాక, మనుషులు మానవ ధర్మాలు మరిచిపోయి యంత్రాల్లాగా బతకడం నేర్చుకున్నాక, ప్రకృతిలోమాత్రం నియతి ఏం వుంటుంది? సకాలానికి వానలు కురవకపోవడం, సకాలానికి పంటలు పండకపోవడం చూస్తూనేవున్నాం! సంవత్సరం అంతా ఎండాకాలంలాగే వుంటూంది! సామాన్యమానవుడి బతుకులోనూ నిత్యం గ్రీష్మతాపమూ, వేసవి గాడుపులే! ఈనాడు మానవ జీవితాన్ని శాసిస్తున్నది మానవత్వపు విలువలూ, ప్రకృతి దర్మాలూకాదు, ఆకలి! కేవలం ఆకలి! తిండిలేనివాడికి తిండికోసం ఆకలి! ఆ ఆకలి తీరినవాడికి యింకా డబ్బుకోసం, సుఖం కోసం, పదవికోసం, కీర్తికోసం, పుణ్యంకోసం ఎడతెగని ఆకలి! ఒకటే ఆకలి!

ఆ రోజు తెల్లవారుఝామునే తెలివి వచ్చేసింది ఎందుకో! మరి నిద్రపట్టలేదు చలిచలిగావుంటే బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ లేచి వీధి అరుగుమీదకి వచ్చి నిలుచున్నాను ఎదురింటి బుగతగారమ్మాయి మీనాక్షి ఆ చీకట్లోనే వంగుని ముగ్గులువేస్తూంది అరుగుమీద వాళ్ళమ్మ హరికేన్ లాంతరు ఎత్తిపట్టుకొని కూతురికి సాయంవుండి, ముగ్గుపెట్టిస్తూంది దేశం అంతా నాగరీకం అయిపోయినా ఆవిడమాత్రం కూతుర్ని కట్టుదిట్టంగా సంప్రదాయపద్ధతిలో పెంచుకువస్తూంది

కె. గోదావరి శర్మ

*"బాబుగోరూ, పండగపూట మా యింట్లోన కూడులేదు బాబుగోరూ. ఈ కంకులు తీసుకెల్తే అరసోలడు గింజలు రాలుతాయి బాబు. బుగతగోరు మహా-రాజులు. ఇది కాకపోతే మరో కంకి మళ్ళీ కట్టేస్తారు పిచికల క్కోసం. దీనితోటి ఈ పూట మేం గెంజి కాచుకుందాం అనుకున్నాను బాబూ! మేం పిచికలకన్న హీనం అయిపోయేం బాబూ!"*

మీనాక్షి తెల్లవారుగట్లే అంత బారీ ముగ్గువెయ్యడంచూస్తే అది దనుర్మాసపు ముగ్గు కాదుకదా అని అనుమానం వచ్చింది నాకు ఇంగ్లీషు నెల, తేదీ గుర్తు తెచ్చుకుంటే డిసెంబరు ఇరవై మరింకేం? మనం గుర్తించనంతమాత్రంలో సూర్యుడు ధనుస్సులోకి రాకుండా వుంటాడా? తరవాత మకరంలోకి వెళ్ళకుండా వుంటాడా? ఈ ఇంగ్లీషు కేలండరుతో యిదే చిక్కు వచ్చిపడింది ఆ వారాలు, నెలలూ చూస్తుంటే ఏమీ తెలియదు ఆదివారం శలవన్న విషయం తప్ప! వాటి పేర్లేవీ మన వాతావరణాన్ని, మన సంప్రదాయాన్నీ సూచించేవికావు అదే మన చాంద్రమానం అయితే, తిది, వార, నక్షత్రాలని బట్టి కాలగమనాన్ని అంచనావేసుకోవచ్చు ఋతువుల మార్పుల్నిబట్టి మన జీవనవిధానాన్ని చుట్టూవున్న ప్రకృతితో అనుసందానం చేసుకోవచ్చు పూర్వం అలాగేవుండేది! మనిషి ప్రకృతికి సమీపంగా, ప్రకృతిలో భాగంగా జీవించేవాడు ఇప్పుడు అంతకంతకూ ప్రకృతికి దూరమౌతూ, ప్రకృతిలోని అందాల్ని, సమతూకాన్ని నాశనంచేస్తూ కృత్రిమమూ - యాంత్రికమూ అయిన జీవన విదానాలకు అలవాటుపడుతున్నాడు!


నా బియ్యీడీ ట్రైనింగు పూర్తయి నా కీ పల్లెటూళ్ళోని హైస్కూల్లో ఉద్యోగం వచ్చినప్పుడు అందరూ నాపట్ల సానుభూతి ప్రకటించారు నేనుమాత్రం చాలా సంతోషించాను మన పల్లెటూళ్ళు పట్నాలంతగా చెడిపోలేదు ప్రకృతి సహజమైన అందం అమాయకత్వం, ముగ్ధత్వం యింకా కొంతలో కొంత అక్కడవున్నాయి ఈ ఊరొచ్చి బుగతగారింటి ఎదురుగా ఈ వాటాలో దిగేక నా అంచనాలు పూర్తిగా తప్పుకాదని గ్రహించి ఆనందించాను ఈ రోజుల్లో వస్తున్న కదలూ, నవలలూ చదివితే మనకి మన పల్లెటూళ్ళు కేవలం రాజకీయాలకి, మురా తగువులకి ఆలవాలాలుగా, అజ్ఞానానికి, మూఢనమ్మకాలకీ పట్టుగొమ్మలుగా,



పేదరికానికి, బూకామందుల దోపిడీకి కాణాచులుగా కనిపిస్తాయి

ఈ విషయాలు కొంతవరకు నిజమే అయినప్పటికీ, కొంతవరకే నిజం మిగతా నిజం పట్టణాలలో వుంటూ పల్లెటూళ్ళగురించి వూహించి రాసేవాళ్ళకి తెలియదు

మిగిలిన పల్లెటూళ్ళు ఏమోగాని కనీసం నేనున్న ఈ ఊరు మాత్రం మరీ అంత చేటులేదు పట్టణాలకన్న, నగరాలకన్న వందరెట్లు నయం ఆ కాలుష్యమూ, ఆ స్పీడూ, ఆ పీకలుతెగిపోయే పోటీలు, కూరగాయలు దొరకక, పాలు దొరకక, మంచినీళ్ళు దొరకక, అద్దెకి యిల్లు దొరకక, పిల్లలకి స్కూళ్ళలో సీట్లు దొరకక, సిటీబస్సుల్లో చోట్లు దొరకక, సినిమాకి వెళ్తే టిక్కెట్లు దొరకక – చీ చీ ఛీ! ఏం జీవితం? ఈ ఊరొచ్చాక నా ప్రాణానికి హాయిగావుంది మనిషి జీవితాన్ని సుఖప్రదంచేసే సత్సంప్రదాయాలు కొన్ని యింకా ఈ పల్లెటూళ్ళో నిలిచివున్నాయి అదిగో మా ఎదురింటి బుగతగారు అలాంటి సత్సాంప్రదాయాలన్నీ మూర్తీభవించిన మనిషిలా కనబడతాడు




బుగతగారి పేరు అప్పారావు 'బుగతగోరు' అన్నది కంబార్లు, పాలేళ్ళ పిలుపులా తోచినా, అందరూ అలాగే పిలుస్తూవుండడంతో నేనూ అలాగే అలవాటుచేసుకున్నాను ఆయన బాగా స్థితిమంతుడు పెద్దమనిషి, పెద్దమనసు తరతరాలుగా వస్తున్న కరిణీకం ఈమధ్యనే పోయింది కొత్తప్రభుత్వం దర్మమా అని అయినా ఆయనకేం లోటులేదు పొలాలమీద అయివేజు బాగానే వస్తుంది ఇద్దరే పిల్లలు అబ్బాయి' పట్నంలో మెడిసిన్ చదువుతున్నాడు కూతురు మీనాక్షి ఊళ్ళోని హైస్కూలుచదువు పూర్తిచేసి ఆపేసింది ఆ పిల్లకి పెళ్ళిచెయ్యాలి బ్రహ్మాండంగా చెయ్యగలడు బుగతగారు ఆ తరువాత కాలుమీద కాలువేసుకు కూర్చోవడమే!

బుగతగారు కథల్లోను, సినిమాల్లోనూ కనిపించే భూస్వాములలాంటివాడు కాదనిపించింది నాకు మహామెత్తని మనసు ఆయన భూతదయ చూస్తే ఆశ్చర్యంవేస్తుందినాకు ఆవులకీ, గేదలకీ సంరక్షణ చెయ్యడంలో పాలేళ్ళతో సమంగా కష్టపడతాడు ఆయన స్వహస్తాలతో లేగదూడలకి గడ్డిపరకలు తినిపిస్తూంటే కథల్లోని ఋషీశ్వరులు గుర్తుకొస్తారు నాకు ఆయన పిల్లిపిల్లలతోటీ, కుక్కపిల్లలతోటీ ఆడుతూవుంటే, దేశానికి ప్రధానిఅయివుండీ పిల్లలతో ఆట పాటల్లో ఆనందంపొందిన చాచా నెహ్రూ గుర్తుకొస్తాడు కుక్కలు, పిల్లులేకాదు, బుగతగారు కుందేళ్ళని, ఒక నెమలిని, ఒక చిలకనీ కూడాపెంచుతున్నారు వాటికి తన చేతులతో తిండిపెట్టడంలో ఆయన చాలా ఆనందాన్ని పొందుతాడు రోజూ పొద్దున్నే ఊళ్ళోని బిచ్చగాళ్ళు, సాధువులు అందరూ వారి గుమ్మంలో హాజరువేయించుకుని పిడికెడేసి బిచ్చం పుచ్చుకునివెళతారు ఆయన వాళ్ళకి పిడికెళ్ళతో పెడితే బగవంతుడు ఆయనకి కుంచాలతో యిస్తున్నాడు చేసిన పుణ్యం వూరికేపోతుందా మరి? దేశంలో ప్రజలెందరో ఎన్నో కష్టాలుపడుతూండగా ఈయన యిలా సుఖజీవనం గడపడం ఏమీ అన్యాయ మనిపించలేదు నాకు యద్భావం తద్భవతి! పాములకి పాలుపోసి, చీమలకి పంచదారపెట్టి సకలభూతాల్లోనూ సర్వేశ్వరుణ్ణి చూసే సత్సంప్రదాయం మనది! దాన్ని ఆయనపెంచి పోషిస్తున్నాడు మంచిదే!

బుగతగారూ, కుటుంబము నాపట్ల కూడా అబిమానంగానే వుంటున్నారు ఊరికి కొత్తవాణ్ణి, ఒంటిగాణ్ణి వాళ్ళు ఆదుకుని అనేకవిదాల సహాయం చెయ్యకపోతే ఎంతో యిబ్బందిపడివుండేవాడిని స్కూల్లో మా కొలీగ్ శేషగిరిరావుతో ఓసారి మాటలమద్య అలా అంటే అతను అదోలా నవ్వి జాగ్రత్త! పెళ్ళికానివాడివి శాఖ ఒకటే! కూతుర్ని అంటగట్టే దురుద్దేశం ఏమన్నావుందేమో అన్నాడు అతను అలా అనడం నాకు నచ్చలేదు ఎదుటివాళ్ళ మంచితనానికి కూడా మనం పెడర్థాలే తియ్యాలా? ఏమోమరి ఈ నాలుగైదు నెలల్లోనూ వాళ్ళకి అలాంటి అబిప్రాయం వున్నట్లు ఎక్కడా బయటపడలేదు ఒకవేళ అడిగేరే అనుకో! ఏం? తీపి దిగదీసిందా? లక్షణంగా చేసుకుంటాను అంతకంటె మంచి అత్తవారు ఎక్కడదొరుకుతారు?

సంక్రాంతి వచ్చింది కోతలు, నూర్పులూ అయి పంటలు యిళ్ళకి చేరుకుంటున్నాయి ఈ ఏడాది పంటలు ఏమంత బాగులేవట! బాగులేనిది మిగతావాళ్ళకి బుగతగారి లోగిలిలో నిత్యమూ పండగే దిగుబడి తగ్గిందని, దరలు పెరుగుతాయని, బీదా బిక్కీ యింకా కష్టాలుపడిపోతారనీ అందరూ చెప్పుకుంటూ వుంటే, బుగతగారి యిల్లు మాత్రం కలకలలాడుతూంది పట్నం నుంచి ఆయన కొడుకు వచ్చాడు బుగతమ్మగారు, మీనాక్షీ పట్టు చీరలు కట్టుకుని, కనులపండువుగా నగలు ధరించి, పిండివంటలూ అవీ తయారుచేస్తూ హడావుడిగా తిరుగుతున్నారు వాళ్ళింట్లో చేసిన స్పెషల్సు అన్నీ నాకూ పోరట్టుపెడుతున్నారు

సంక్రాంతిపండగ శలవులకి నేను యింటికి వెళ్ళలేదు ఇక్కడే బాగుంటి నాకు ప్రైగా ట్యూషన్లు కొన్ని ఒప్పుకున్నానేమో, అవన్నీ వదిలేసి యిరవై రోజులపాటు వూరికే పట్నంవెళ్ళాలనిపించలేదు వెళ్ళనందుకు విచారమూలేదు

పండగ మూడు రోజులు బోజనానికి బుగతగారింటికే వచ్చెయ్యమన్నారు నేను మొదట మొహమాటపడదామనుకున్నానుగాని, మా అమ్మమ్మ చెప్పిన తొర్రి రాచ్చిప్ప కథ జ్ఞాపకంవచ్చి, మానేశాను ఆ కథలో వెనకటికి నాలాంటివాడే ఒకడు పెళ్ళి భోజనానికి పిలిస్తే వెళ్ళకుండా మొహమాటపడ్డాడట! కాని తీరా బోజనాలవేళకి పందిట్లోంచి వాసనలు వస్తూవుంటే, నోరూరుతూవుంటే తన మొహమాటానికి తనే మొహం వాచేట్లు చివాట్లుపెట్టుకున్నాడట! అందులోనూ గుమ్మడికాయ ముక్కలువేసిన సంతర్పణపులుసు ఘుమ్మని ఘుమఘుమలాడిపోతూవుంటే మరి ఆగలేకపోయేడట! ఇంట్లో ఒక తొర్రి రాచ్చిప్ప వుంటే అది తీసుకువెళ్ళి, గోడమీద నుంచి 'పిన్నిగారూ దీనితో కొంచెం పులుసు యిస్తారూ?' అని అడిగేడట! మహరాజులా పందిట్లోకి వచ్చి పూర్తి 'భోజనం చెయ్యమంటే మానేసి ఈ ఖర్మ ఏమిటని ఆవిడ దెబ్బలాడి, వాణ్ణి పిలిచి తీసుకెళ్ళి

విస్తరివేయించిందిట కథ బాగానేవుందిగాని, కథలో రాచ్చిప్పకి ఆ తొర్రి ఎందుకో నాకు అర్థంకాలేదు బహుశా వెర్రిమొర్రి ఆలోచనలుచేసే కథానాయకుడి వ్యక్తిత్వంలోని తొర్రికి ఆ రాచ్చిప్ప తొర్రి 'ఆబ్జెక్టివ్ కోరిలేటివ్' కావచ్చు మా అమ్మమ్మ టి ఎస్ ఇలియట్‌ని (ఆ మాటకొస్తే మరే టిడియస్ ఇడియట్‌నీ) చదవలేదు కాని అంతకన్న సింబాలిక్‌గా కథలు చెప్పగలదు

ఆవిదంగా ఆహ్వానితుడినై వాళ్ళింటికి భోజనానికి వెళ్ళేను నేను మా కోలీగ్ శేషగిరిరావు నా మనసులో ఆ అనుమానపు పిశాచాన్నీ, ఆశా దేవతనో ప్రవేశపెట్టినప్పటి నుంచీ నేను బుగతగారి కుటుంబాన్ని ఆ దృష్టితోనే చూస్తున్నాను అంతకంతకీ నేను అదృష్టవంతుడిననే అనిపిస్తున్నది

బుగతగారబ్బాయి వెంకట్ మాత్రం నాదగ్గర కొంచెం పోజుకొట్టేస్తున్నాడు కాబోయే డాక్టరుకదా' నేనేమో ఆఫ్టరాల్ బియిడి మేష్టర్ని' నేనంటే కొంచెం చిన్నచూపు వుండడం సహజమేకదా' నేనే అతని బలహీనతని సానుభూతితో అర్థంచేసుకుని క్షమించేద్దామని నిశ్చయించుకున్నాను మెడిసిన్ చదువుతున్నాడు కాబట్టి ఈ మాత్రం గౌరవిస్తున్నాను గాని, మరో నాలుగేళ్ళు చిన్నవాడైవుంటే 'ఏంవాయ్ మ్లేడియర్ వెంకటేశం' అనవలసిన పొజిషను కాదూ నాదీ? బావమరిది అలావున్నా – కుర్రతనం క్షమించెయ్యవచ్చు – అత్తగారూ అమ్మాయీ మాత్రం నేనంటే ఆపేక్షగానే వుంటున్నారు మీనాక్షి కూడా పెద్ద అందగత్తె కాకపోయినా, తలంటుపోసుకుని, పట్టుచీర కట్టుకుని, నగలూ గిగలూ పెట్టుకుంటే చూడడానికి బాగానేవుంది అయినా సంసారులకి అందమా ముఖ్యం?కొరుక్కుతింటామా?

సంక్రాంతినాడు భోజనం మరీ సుష్టుగా తినవలసివచ్చింది నా కసలే గారెలు యిష్టం మా అత్తగారూ, మీనాక్షీ కలిసి మామూలు గారెలూ, పెరుగ్గారెలూ కూడా మహాపసందుగా తయారుచేశారు భోజనం చేస్తున్నప్పుడే గట్టిగా నిశ్చయించుకున్నాను – తింటే ఈ యింటి గారెలే తినాలి చేసుకుంటే ఈ యింటి పిల్లనే చేసుకోవాలని జీవితమంతా యిలాంటి గారెలు తింటూ కూర్చోవడంకన్నా ఆనందం ఏముంటుంది?

భుక్త గారింటి భోజనంవల్ల భుక్తాయాసం కలగకపోతే ఆశ్చర్యంగాని కలిగితే ఆశ్చర్యం ఏముంది? అమరావతి కథల్లోని అప్పంబొట్లులా అంత తిన్న తరవాత ఆరేడు మైళ్ళయినా నడిస్తేగాని ఆయాసం తగ్గదనిపించింది తిరిగివచ్చాకయినా రాత్రి భోజనం ఏమీ చెయ్యలేనేమో' లఘువుగా ఓ డజను గారెలతో సరిపెట్టుకోవచ్చు'

సాయంకాలం కాస్త పొద్దు వాటారేక ఊరవతల పొలాలకేసి బయలుదేరేను వెళ్ళేముందు – నూనె పిండివంట తిన్నానుకాదూ, దుర్దాహం – బుగతగారి యింటిలో కంచుగ్లాసుడు శ్రేష్ఠమైన మజ్జిగ దప్పికపుచ్చుకుని మరీ బయలుదేరేను ఊళ్ళో సంక్రాంతి ఏమంత సందడిగాలేదు మర్నాడు కనుము, పశువులపండుగ కదా ఎంత ఉత్సాహంగా, కోలాహలంగా వుండవలిసింది' ఏమీలేదు' ఊరంతా వెలవెలబోతున్నట్టువుంది

నిజమేమరి – ఈ ఏడు పంటలు బాగులేవు మనుషుల తిండికే మొహం చూసుకోవాల్సివస్తూంటే, మరి పశు గ్రాసం లేక పశువులు నీరసపడిపోవూ? ఎడ్ల పందాలు జరపడానికి మనుషులకీ, ఎడ్లకీ కూడా ఉత్సాహంలేదు గంగిరెద్దులు బక్కచిక్కి, ఎన్నిరంగుబట్టలు కప్పినా రీవిలేక, పౌరాణిక నాటకాల్లో వేషదారుల్లా వున్నాయి ముందే చెప్పేనుకానూ, పల్లెటూళ్ళు పల్లెటూళ్ళు కాకుండాపోయి చాలాకాలమయిందని' ఏదో బుగతగారి యిల్లు లాంటి యిళ్ళు ఎక్కడో ఒకటో అరో – పండగని పండగలా జరుపుకునేవి' పాపం అందరికీ ఆ అదృష్టం వుండొద్దూ? సానుభూతితో నిట్టూర్చేను నేను

నేను ఊళ్ళోకి తిరిగివచ్చేసరికి బాగా చీకటిపడిపోయింది బుగతగారి యింటిముందు మనుషులు గుమిగూడి ఏదో గొడవ జరుగుతున్నట్టుగా వుంటే గబగబ అటు వెళ్ళేను

బుగతగారు ఓ పన్నెండేళ్ళ గుంటడిని పట్టుకుని చావబాదేస్తున్నారు చుట్టూ వున్నవాళ్ళంతా ఆయననే ప్రోత్సహిస్తున్నారుగాని, ఆ కుర్రాడిమీద జాలిపడడంలేదు నా కళ్ళని నేను నమ్మలేకపోయేను బుగతగారేమిటి అలా ఓ మనిషిని పట్టుకుని కొట్టడం ఏమిటి? 'అలుగుటయే ఎరుంగని అజాతశత్రువు ' అన్నట్టు, ఆయనకే కోపం వచ్చిందంటే ఆ గుంటవెధవ ఏదో క్షమించరాని మహాపరాధమే చేసివుంటాడనిపించింది నా పక్కనే నిలబడ్డ కోనారి ఆ మాటే అన్నాడు అసలు బుగతగోరికి కోపమే రాదు ఒస్తే మాత్తరం మరి మనిషికాడు

ఏమైనా, ఎవరు వూరుకున్నా నేను చూస్తూ వూరుకోలేకపోయేను ఎలాంటి తప్పుచేసినా ఓ బక్కప్రాణపు వెదవని పట్టుకుని అలా కొట్టడం అమానుషం కాదూ? కొంచెం చొరవచేసి ముందుకెళ్ళి బుగతగారి చేతుల్లోంచి ఆ బుడతగాణ్ణి విడిపించాను ఆయన నన్నుచూసి కొంచెం తగ్గేడు అయినా యింకా ఆయాసంతో రొప్పుతూ తాడు తీసుకురండి వెదవని స్తంభానికేసి కట్టేద్దాం అంటున్నాడు చిన్న కుర్రాణ్ని కొట్టడమే ఆయనకి అంత శ్రమకలిగిస్తే, ఆ దెబ్బలుతిన్న కుర్రాడికి ఎంత నొప్పి, బాధ కలిగివుంటాయి?

'ఏమైంది అసలు? ఎందుకు కొడుతున్నారు? అని జనాంతికంగా అడిగాను నేను ఉద్రేకంగానే

అందరూ ఒకేసారి కలగాపులగంగా చెప్పడం ప్రారంభించేరు వాళ్ళ మాటల చిక్కుతీసి, పొల్లు వదిలేస్తే సారాంశం యిదీ! బుగతగారి యింటి వసారా చూరుకి వరికంకులు గుత్తిగా కట్టి వేలాడదీస్తారు – పిచికలూ పిట్టలూ తింటాయని పల్లెటూళ్ళలో అదో ఆచారం గుమ్మానికి ముందు అలంకరణలాగా వుంటుంది పుణ్యానికి పుణ్యమూను బుగతగారి భూతదయకి యిదో నిదర్శనం చూరువెంబడి వరసాగ్గా నాలుగైదు గుత్తులు అలా వేలాడుతూవుంటాయి పిచికలు వాటిని పొడుచుకు తింటూవుంటే ఆయన ఎంతో



## రొంప పట్టినా పాట హిట్!

"పావమన్నిప్పు" అనే తమిళ చిత్రంలో "అత్తాన్ ఎన్ అత్తాన్" అనే పాట పాడవలసిన సమయంలో గాయని సుశీలకు బాగా రొంప పట్టింది "ఫరవాలేదమ్మా ఇప్పటి మీ వాయిస్ ఆ గంభీరమైన సన్నివేశాన్ని ఎంతో రక్తి కట్టిస్తుంది- పాడండి"- అంటూ సంగీత దర్శకుడు ఎం. ఎస్ విశ్వనాథం ఆనాడే ఆమె చేత ఆ పాట పాడించి, రికార్డ్ చేయించాడు

ఆ పాట గొప్ప హిట్ అయింది!

పాఠకులకో సవాల్! 29

# టిట్ ఫర్ టాట్

"మాయింట్లో గదికి రెండేసి దీపాలు ఒక్కో ఫ్యానూ-వున్నాయ్!"

* రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"ఏం లాభం! జనరేటర్ లేదుగా!"

-పి.ఎస్.రత్నమ్మ (కడప)

* రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"కాని ఏం చేస్తాం! కరెంటు ఛార్జీలు కట్టలేదని 'ఫ్యూజు' తీసుకెళ్లారుగా!"

-పి.శ్రీనివాసులు (అనంతపురం)

## మరి కొన్ని వాగ్బాణాలు

"వెలగనివీ, తిరగనివీ ఎన్నుంటే మాత్రం ఏం లాభం చెప్పు!"

-కె.ఎస్.మాచన్న (తాళ్లపూడి)

"కాని ఏం లాభం ఓల్టేజి డవున్ కదా?"

-న్యాయపతి రమేష్‌బాబు (హైదరాబాద్)

" 3 క్రొవ్వొత్తులూ, 4 విసన కర్రలూకూడా వున్నాయా?"- ఇదే అర్థం వచ్చేలాగ కనీసం 300 మంది వ్యాఖ్య రాసి పంపారు. వారందరికీ అభినందనలు! 'పవర్ కట్' యింత హింస పెడుతున్నదన్నమాట. చోటు చాలదు కనుక యీ వ్యాఖ్య పంపిన వారంద' పేర్లు యిక్కడ యివ్వలేకపోతున్నాము!

-ఎడిటర్

"ఓస్! ఇంతేనా? యివి కాకుండా మాయింట్లో ఒకటార్చి, ఒక క్రొవ్వొత్తి, ఒక అగ్గిపెట్టె వున్నాయి!"

-భానుమతి (మద్రాసు)

### లక్కీ పేర్లు

పొదునారాయణ (ఆకివీడు), వి.జె.ప్రసాద్ (విశాఖపట్నం), ఎల్.శ్రీనివాస్ (భువనేశ్వర్), వి.జగదీశ్ (వరంగల్), కె.వి.ఎస్.ప్రసాద్ (కందుకూరు), ఎస్.శ్రీనివాసమూర్తి (నెల్లూరు), జి.ఎల్.నరసింహారావు (విజయవాడ), పి.శివరామకృష్ణ (కావలి), జి.శ్రీధర్ (వెల్లుల్ల), ఎం.కళ్యాణి (బెండమూర్లంక).

**ఇవాళ వుంటుంది రేపు పోతుంది-దీని గురించి "వర్రీ" ఎందుకు?**

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టవచ్చినట్టుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం.ప్రచురించిన రెంటికీ రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.

***26-7-'89లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!***

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక- మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్లీ ప్రయత్నించండి!

-ఎడిటర్

## భూతదయ

ఆనందంగా ఆ దృశ్యాన్ని పరికిస్తూవుంటాడు ఇవాళ యిందాకా చీకటిపడుతున్నవేళ ఈ గుంటడు ఆ గుత్తుల్ని తెంపుకుపోతున్నాడట! కంబారి చూసి పట్టుకున్నాడు

బుగతగారు వాడిని తినేసేటట్టు చూస్తూ అంటున్నాడు నోరులేని పిట్టలకోసం పెట్టిన నాలుగు గింజలూ గెద్దలా తన్నుకుపోతున్నావుకదా, నీకు పాపభీతి అన్నది ఏ కోశాన అయినా వుందిరా? పాపం ఆ అమాయక జీవులమీద జాలి అయినా కలగలేదురా వాటి నోటిముందు కూడు పడగొట్టడానికి? వేలెడు వెధవ్విలేవు, అప్పుడే నీకు దొంగతనమా? పెద్దయితే నువ్వు దోపిడీలేనా చేస్తావు, ఖూనీలేనా చేస్తావు నిన్ను యిలా వొదిలిపెట్టకూడదు జైల్లో పెట్టించాలి నిన్ను తోటకూరనాడే చెప్పకపోతినే అన్నట్టు, ఇలాంటి దొంగవెధవలకి చిన్నప్పుడే బుద్ధిచెప్పాలి మానుల్లా ఎదిగిపోతే మరి వంగరు! అంత గట్టిగా ఆయన మాట్లాడడం నేనెప్పుడూ చూడలేదు

బుగతగారి భూతదయ మీద, మంచితనంమీద మొదటిసారిగా నాకు అనుమానం కలిగింది ఆ కుర్రాణ్ని ఎడంగా తీసుకెళ్ళి ఎందుకా పని చేశావని అడిగాను

వెక్కిళ్ళమధ్య వాడు చెప్పిన సమాధానం బాబుగోరూ, పండగపూటా మా యింట్లోన కూడులేదు బాబుగోరూ ఈ కంకులు తీసుకెళ్తే అరసోలడుగింజలు రాలుతాయి బాబు బుగతగోరు మహారాజులు ఇదికాకపోతే మరోకంకి మళ్ళీ కట్టిస్తారు పిచికలకోసం దీనితోటి ఈ పూట మేం గెంజి కాచుకుందాం అనుకున్నాను బాబూ! మేం పిచికలకన్న హీనం అయిపోయేం బాబూ! దెబ్బల నొప్పికన్న, దొంగతనం చెయ్యాల్సివచ్చిన పరిస్థితి, నలుగురిమధ్యా దొంగ అనిపించుకున్నందుకు అవమానమూ వాడి మాటల్లో ఎక్కువగా కనబడ్డాయి

బుగతగారిని ఎలాగో శాంతపరిచి, కొట్టింది చాలని ఆ గుంటడిని విడిపించి వెళ్ళిపొమన్నాను నా తలంతా గజిబిజిగా – గందరగోళంగావుంది

ఆ రాత్రి నాకు అన్నం తినాలనిపించలేదు అన్నమేకాదు బుగతగారింటి గారెలు కూడా ఆకలిలేక కాదు గారెలు కనరెక్కికాదు అంతః మించినదేదో వుంది

●